





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 22 డిసెంబర్ 2025


### కొత్త సర్పంచులకు

# సమస్యల స్వాగతం

## రెండేళ్ల ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ సమస్యలు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు లకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిన గ్రామాల్లో అభివ ృద్ధి పనులు స్తంభించిపోయాయి. పారిశు ద్ధ్యం, డ్రైనేజీ, చెత్త సేకరణ వంటి మౌలిక సమస్యలు తీవ్రంగా మారాయి.పారిశుద్ధ్యం అస్తవ్యస్తం ప్రజల ఆరోగ్యంపై ప్రభావం మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా కుంటుపడింది. ముఖ్యంగా మేజర్ గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి, ప్రధాన రహదారుల

మిగతా 2 లో..

## నేడే ప్రమాణ స్వీకారోత్సవం

**కొండపాక మేజర్ న్యూస్.....**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించినందున నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు వార్డుసభ్యుల కుసోమవారం ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మండలఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను ఆయా గ్రామాల గ్రామపంచాయతీ ల వద్ద గ్రామాల యొక్క ప్రత్యేక అధికారులు వారితో ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు

### గీతంను సందర్శించిన ట్రిపుల్ ఐడీ హైదరాబాద్ మేనేజింగ్ కమిటీ



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ), హైదరాబాదు ప్రాంతీయ చాప్టర్ యొక్క మేనేజింగ్ కమిటీ సభ్యులు అధికారక సందర్శనలో భాగంగా, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ను ఇటీవల సందర్శించారు.సందర్శనలో భాగంగా, ఆర్కిటెక్చర్ స్కూల్ విద్యా వ్యవస్థ, అక్కడి స్థితిగతులు, కీలకమైన మౌలిక సదుపాయాలను కమిటీ సమీక్షించింది. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ వర్క్ ఎగ్జిబిషన్ ప్రధాన ఆకర్షణగా నిలవగా, కమిటీ సభ్యులు అక్కడున్న విద్యార్థులతో నేరుగా సంభాషించారు. ఆవిష్కరణ, డిజైన్ సున్నితత్వం, విద్యాపరమైన కఠోరతను ప్రతిబింబించే విద్యా ప్రాజెక్టుల ప్రత్యేక ప్రదర్శనను కూడా కమిటీ సభ్యులు వీక్షించారుట్రిపుల్ ఐడీ ప్రతినిధి బ ృందాన్ని ఉద్దేశించి గీతం స్కూల్ ఆఫ్

మిగతా 2 లో..

### ఇంజక్షన్ మిస్టరీ....

# కోమాలోకి బాధితుడు

## చేతులెత్తేసిన డాక్టర్లు హైదరాబాద్‌కు రిఫర్

**సంగారెడ్డి, మేజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణంలోని వెల్నెస్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రతాప్ గౌడ్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకువచ్చిన క్రమంలో జరిగిన పరిణామాలు అనుమానాలకు తావిస్తున్నాయి.ప్రాథమిక చికిత్సలో భాగంగా డాక్టర్ ఇంజక్షన్ ఇవ్వగానే బాధితుడు ఒక్కసారిగా అపస్మారక స్థితికి చేరుకొని కోమాలోకి వెళ్లినట్టు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇంజక్షన్ అనంతరం అతని ఆరోగ్య పరిస్థితి వేగంగా క్షీణించడంతో బంధువులు భయాందోళనలకు గురయ్యారు.పరిస్థితి అదుపు తప్పడంతో వెల్నెస్ ఆసుపత్రి డాక్టర్లు చికిత్సకు చేతులెత్తేసి, బాధితుడిని వెంటనే హైదరాబాద్‌కు రిఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఇంజక్షన్ వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్న ఆరోపణలపై స్పష్టత ఇవ్వకుండా, బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారని బంధువులు మండిపడ్డారు.ఈ ఘటనతో ఆసుపత్రి ఎదుట ఉద్రిక్తత నెలకొంది. వైద్యుల నిర్లక్ష్యమే బాధితుడి





మిగతా 2 లో..

### కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ గాంధీ విగ్రహం వద్ద దీక్ష చేపట్టిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

పనికి ఆహార పథకం పేరు లో నుండి మహాత్మా గాంధీ పేరు ను తొలగించిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం చర్యను నిరసిస్తూ ఆదివారం సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గంజి మైదాన్ గాంధీ విగ్రహం వద్ద దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా TGIIC చైర్మెన్



మిగతా 2 లో..

### కరాటే ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన ముజఫర్




మిగతా 2 లో..

## కొత్త సర్పంచులకు

# సమస్యల స్వాగతం

(మొదటి పేజీ తరువాయి..)

ఇరువైపులా మురికినీరు నిల్వ ఉండడం సాధారణమైపోయింది. చెత్త కుప్పలు తొలగించకపోవడంతో దోమల పెరుగుదల అధికమై, జ్వరాలు, చర్మవ్యాధులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నిధుల కొరతతో నిలిచిపోయిన అభివృద్ధి పనులుకొన్ని గ్రామపంచాయతీలకు సరైన ఆదాయం లేకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొంది. వీధి దీపాల మరమ్మతులు, డ్రైనేజీ శుభ్రత, చెత్త తరలింపు వంటి పనులకు కూడా నిధులు అందుబాటులో లేవు. దీంతో గ్రామాల రూపురేఖలు మరింత దయనీయంగా మారాయి.పంచాయతీ ట్రాక్టర్లు మూలన భారం సర్పంచులపైగత ప్రభుత్వం అందించిన పంచాయతీ ట్రాక్టర్లు సరైన నిర్వహణ లేకపోవడంతో ప్రస్తుతం మూలనపడ్డాయి. ట్రాక్టర్లకు అవసరమైన మెయింటెనెన్స్ ఖర్చులు కూడా కొత్తగా ఎన్నికైన సర్పంచులపై పడుతున్నాయి. ఇది వారిపై ఆర్థికంగా, పరిపాలనపరంగా అదనపు భారం అవుతోంది.ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ప్రజల ఆకాంక్షకొత్తగా గెలుపొందిన సర్పంచులు సమస్యలను గుర్తించి స్పష్టమైన అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు.గ్రామాల అభివృద్ధికిపారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిడ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణచెత్త సేకరణకు శాశ్వత పరిష్కారంపంచాయతీ వనరుల సమర్థ వినియోగంవంటి చర్యలు తక్షణమే చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.పాలకులు స్పందిస్తేనే గ్రామాలకు కొత్త ఊపిరి ప్రభుత్వం, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో స్పందిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని స్థానికులు ఆశిస్తున్నారు. నూతన సర్పంచులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక, పరిపాలనా సహకారం అందితే గ్రామాలకు తిరిగి అభివృద్ధి బాట పడుతుందని భావిస్తున్నారు.

## భద్రాచల రామయ్య గోటి తలంబ్రాలు పంపిణీ.....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**



భద్రాచల సీతారామయ్య కళ్యాణ గోటి తలంబ్రాలు అందించిన మంగోలు గ్రామ ప్రజలు ఆదర్శంగా నిలిచారని భక్తి రత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. కుకునూరుపల్లి మండలం మంగోల్ గ్రామంలో ఆదివారం హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకొని భద్రాచల శ్రీరామరక్ష స్తోత్రము పుస్తకాలు ముత్యాల తలంబ్రాలు వాటి పవిత్ర గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన గోటి తలంబ్రాలు భద్రాచల రామయ్య కు అందించిన ఘనత మంగోల్ గ్రామ భక్తులదేఅని కొనియాడారు. గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అన్నారు మాచేతులతో గోటి తలంబ్రాలు భద్రాచలం కు అందించి తిరిగి తీసుకోవచ్చు ఇవ్వడం రామకోటి రామరాజు రామ భక్తి అభినందనీయం అన్నారు. ఏమి ఆశించకుండా భక్తులకు సేవ చేసే భగవంతుని సేవగా భావించి చేస్తున్న సేవలు అందరికీ సాధ్యం కాదని రామరాజు కే సాధ్యం అయిందని అన్నారు. ఆయనకు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంగోలు గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు అధైర్య పడవద్దు మేమున్నాం....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**



కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యం కాంగ్రెస్ శ్రేణులు అధైర్య పడవద్దు మేమున్నాం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఇండ్ల లలిత కనకయ్య ముదిరాజును పరామర్శించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు మేమున్నాం గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిద్దాం, కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు.నర్సారెడ్డి ఆంక్ష రెడ్డి సమక్షంలో ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఇండ్ల కనకయ్య ఆబెద్ కొంతం కరుణాకర్ డైరెక్టర్ సత్య గౌడ్ తాడూరు రమేష్ వార్డు మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గంగాధర్ కుఘన సన్మానం

**కొండపాక మేజర్ న్యూస్.....**

మండల పరిధిలోని బందారం గ్రామానికి చెందిన కొలుపుల గంగాధర్ నూతనంగా ఎన్నికైన సందరరేగా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో



సంఘం అధ్యక్షులు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శాలువాతోఘనంగా సన్మానించారు మిఠాయిలు పంచిపెట్టారుఅనంతరం గౌరవ అధ్యక్షులు దుర్గారెడ్డి మల్లారెడ్డి భగవాన్ రెడ్డి లుమాట్లాడుతూ గ్రామానికి ఎన్నికైనటువంటి గంగాధర్ మంచి విద్యావంతుడు గుణవంతుడు కాబట్టి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మంచి పేరు సంపాదించుకోవాలని వారు తెలిపారు గ్రామాన్ని మండలంలోని కాకుండా రాష్ట్రంలోఆదర్శంగా నిలిచి విధంగా అభివృద్ధి చేయాలని నూతన పాలకవర్గంతో గ్రామ పెద్దలతో అందరితో కలిసి అందరి సలహాలు పాటించి గ్రామాన్ని ముందు చాలని వారు సూచించారు ఈ సందరరేగా గంగాధర్ మాట్లాడుతూ అందరు సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపే విధంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సంఘ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఇంజక్షన్ మిస్టరీ.... కోమాలోకి బాధితుడు

(మొదటి పేజీ తరువాయి..)



ప్రాణాలకు ముప్పుగా మారిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి తీవ్రతను గమనించిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆసుపత్రి పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతుండగా, ఇంజక్షన్ ఇచ్చిన విధానం, వాడిన మందులు, చికిత్సలో జరిగిన లోపాలు అన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టనున్నారు. వెల్నెస్ ఆసుపత్రిలో జరిగిన ఈ ఘటనపై నిజానిజాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఇంజక్షన్ ఇచ్చాక కోమా చేతులెత్తేసి హైదరాబాద్ రిఫర్ చేశారు.ఇది వైద్య నిర్లక్ష్యమా? లేక నిర్లక్ష్యానికి ముసుగులా?.. హాస్పటల్ పై బాధితుని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.

## గీతంను సందర్శించిన ట్రిపుల్ ఐడీ హైదరాబాద్ మేనేజింగ్ కమిటీ



(మొదటి పేజీ తరువాయి..)

ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ఆర్. బందన్ కుమార్ మిశ్రా ప్రసంగించారు. ఆర్కిటెక్చర్ విద్యలో రాణించడానికి సంస్థ యొక్క నిబద్ధతను పునరుదాటించడంతో పాటు ట్రిపుల్ ఐడీ హైదరాబాదు చాప్టర్ సహకారం యొక్క ప్రాముఖ్యతను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. అర్థవంతమైన విద్య, వృత్తిపరమైన సహకారాల ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్శనను అసిస్టెంట్ ప్రొఫెసర్ స్నిగ్ధ రాయ్ సమన్వయం చేశారు.

## కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ గాంధీ విగ్రహం వద్ద దీక్ష చేపట్టిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం జాతి పిత మహాత్మా గాంధీ పేరు తొలగించాలానే కుట్ర చేస్తున్నారని అన్నారు దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని ధారపోసిన వెక్తి మహాత్ముడు గాంధీ గారిని అవమానించిన బీజేపీ ని ప్రజలు క్షేమించరని అన్నారు దేశ స్వాతంత్ర్యం లో ఒక్క బీజేపీ నాయకుడు పాల్గొనలేదు అన్నారు బీజేపీ ప్రభుత్వం గాడ్సే ఆశయాలతో ముందుకు సాగుతుంది అన్నారు ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు టీపీసీసీ కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, బుచ్చిరాములు,కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, బొంగుల రవి, ప్రవీణ్, నర్సింహారెడ్డి, మహేష్ , తాహిర్,కసిని రాజు,నవాజ్, ఆరిఫ్, బబు,తదితరులు పాల్గొన్నారు

### కరాటే ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన ముజఫర్

**కొండపాక, మేజర్ న్యూస్...**

.తెలంగాణ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ లో దుద్దెడ గ్రామానికి చెందిన ముజఫర్ ఫైరింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ఇన్స్ట్రక్టర్, బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డిగ్రీ మాస్టర్ తిరుపతి నరసింహులు తెలిపారు.ఐ ఖుముథే స్పైరింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆయన ఆదివారం విలేకరులకు దుద్దేడలో తెలిపారు. జూనియర్ కటాస్ విభాగంలో దర్గా గ్రామానికి చెందిన అక్షయ్ సిల్వర్ మోడల్ సాధించినట్లు నరసింహులు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం కేంద్రంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ లో విద్యార్థులు ప్రతిభ చూపడం పట్ల తిరుపతి నర్సింలు విజేతలిద్దరిని అభినందించారు.

# పేట అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకుల సమావేశం




**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఆదివారం ఉదయం ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, టి పి సి సి ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సదాశివపేట పట్టణంలోని 26 వార్డులలో పలు అభివ ృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా ఇంతకుముందు పట్టణ అభివ ృద్ధి పలు వార్డుల్లో సిసి రోడ్స్ సీసీ డ్రైన్స్ పనులు మరియు పలు అభివ ృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినా 18 కోట్ల నలభై లక్షల రూపాయల పనులు ఆల్రెడీ టెండర్ కు వెళ్లడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని ఇవేకాక మరికొన్ని అభివ ృద్ధి పనులకు 26 వార్డులలో వార్డు ఇన్చార్జిలు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ ద్వారా సిసి డ్రైనేజ్ సిసి రోడ్ విద్యుత్ స్తంభాలు మైనార్టీ షాదీఖానా గురించి కూడా తెలపడం జరిగింది అభివ ృద్ధి పనులకు నిధులు గురించి బోర్ల గురించి అదేవిధంగా మంచినీటి సమస్య గురించి నివేదిక పంపడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలు ప్రతి ఇంటికి చేరేలా అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు సూచించడం జరిగింది. నెంబర్ వన్ ఉచిత కరెంటు నెంబర్ టు రేషన్ కార్డు నెంబర్ 3 సన్న బియ్యం నెంబర్ 4 బస్సు నెంబర్ 5 రుణమాఫీ నెంబర్ 6 500 గ్యాస్ సబ్సిడీ ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ,మాజీ బీసీ కార్పొరేషన్ నెంబర్ పట్నం సుభాష్, మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్లు పట్లూరి నాగరాజుగౌడ్, లక్ష్మీప్రసన్న, శంకర్ గౌడ్,గుండు రవికుమార్,రాయిపాట్ రమేష్, సత్యనారాయణ డైరెక్టర్లు రాములు గౌడ్ విషు?వర్ధన్ రెడ్డి, వాజిద్ కళావతి ఎండి సాబీర్ గంగారం స్వరూప ఇందిరమ్మ కమిటీ నెంబర్స్ వార్డ్ ఇంచార్జ్ మఠం వీరన్న కౌలె విజయ్ కుమార్ ఎండి లతీఫ్ రాఘవేందర్ నాగేష్ తుకారాం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు**

మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడలకు సంపూర? సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో కరీంనగర్ కేంద్రంగా జరుగునున్న రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటున్న సంగారెడ్డి జిల్లా జట్టుకు లక్ష 50 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం పటాన్చెరువు పట్టణంలోని తన నివాసంలో జిల్లా జట్టుకు డబ్బులు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నేటి తరం యువతకు సూార్తినిచ్చేలా మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులు క్రీడా పోటీలలో పాల్గొంటూ అదుతేమైన విజయాలు సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి ఒక్కరూ సంపూర? సహకారం అందించాలని కోరారు. రాష్ట్రస్థాయి పోటీలలో సంగారెడ్డి జిల్లా జట్టు ఘన విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఫహీం ఇక్బాల్, కార్యదర్శి సామెల్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ తల్లికి సంగారెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలంలోని నాగ్సానపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ కాశీపురం రవికుమార్ గ్రామంలోని ఎల్లమ్మ తల్లి మందిరం వద్ద పూజలు నిర్వహించగా ఇట్టి కార్యక్రమంలో సంగారెడ్డి గౌరవ శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆ గ్రామ దేవతలు చల్లగా గ్రామాన్ని కాపాడాలని గ్రామ ప్రజలను కాపాడాలని మొక్కుకున్నారు గ్రామంలోకి శాసనసభ్యులు ప్రవేశించగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున భాజా భజంత్రీలతో డప్పు జప్పులతో స్వాగతం పలికి ఘనంగా శాలువాలతో సన్మానించారు అలాగే సర్పంచ్ కు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు గ్రామ ప్రజలకు అందరికీ శాలువాలతో సత్కరించే అభినందనలు తెలిపారు గ్రామ ప్రజలు మీకు ఇచ్చిన ఈ సదవకాశాన్ని ప్రజలందరికీ మేలు జరిగేలా మీరు క ృషి చేయాలని అలాగే ఎటువంటి సమస్య వచ్చినా నాకు తెలిపినచో అతి సమస్యను వీలైనంత త్వరగా నేను పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు పాలకవర్గం సాక్షిగా హామీ ఇచ్చారు గ్రామ సర్పంచ్ రవికుమార్ ఉపసర్పంచ్ ప్రశాంత్ ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోల్ల ఆంజనేయులు మాజీ గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గ్రామ శాఖ అధ్యక్షులు కుమ్మరి రమేష్ వార్డు సభ్యులు రవి లతా సుధా సుమిత్ర నర్సింలు మంగమ్మ నరసింహ గౌడ్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# నేడు గ్రామపంచాయతీ ప్రమాణ స్వీకారాలు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**

మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామాల వ్యాప్తంగా నేడు నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న సర్పంచులు ఉపసర్పంచులు వార్డు నెంబర్ల ప్రమాణ స్వీకారాలు చాలా రోజులుగా ఈరోజు రేపు అంటూ వాయిదా వేస్తూ వస్తున్న పంచాయతీ ఎన్నికలు కంప్లీట్ కావడంతో వివిధ పార్టీల నుంచి పోటీలో నిలబడి నెగ్గిన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు నెంబర్ల ప్రమాణ స్వీకారాలు ఈరోజు కానున్నాయి ప్రమాణ స్వీకారాలు కంప్లీట్ అయిన తర్వాత గ్రామ అభివ ృద్ధికి ముందుకెళ్లే ప్రయత్నాలకు ఆలోచనలు పదునుపెట్టే ప్రయత్నంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నెగ్గిన అభ్యర్థులు.

# నిజాంపేటలో ముమ్మరంగా వాహనాల తనిఖీ..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం ఎస్సై రాజేష్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు.అలాగే ప్రతి ఒక వాహనదారుడు లైసెన్స్,ఆర్ సి ఇన్సూరెన్స్, కలిగి ఉండాలని హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని వాహనదారులకు సూచించారు. పెండింగ్ చాలన్ ఉన్నట్లయితే తప్పకుండా ప్రభుత్వానికి చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ హరీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కోరిన వారికి కొంగుబంగారంగా శ్రీ సిద్ధి వినాయక ఆలయం..







**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రేజింత్ గ్రామ సమీపంలో స్వయంభూ సిద్ధివినాయక స్వామివారి జాతరోత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే మొదటి రోజు ఆదివారం నాడు ఉదయం 10గంటల నుంచి వేదఘోషం, దీప ప్రజ్వలన, ధ్వజారోహణం , స్వస్తి పుణ్యహవాయనం , స్వామివారికి అభిషేకం, లక్ష పుష్పార్చన, మంటపరాధన,దేవతా ఆవాహనం, మహామంగళారతి, తీర్థ ప్రసాద వితరణం, అన్నదాన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం, మంగళవారం ఉదయం నుంచి చండీ శ్రీ సిద్ది వినాయక స్వామివారికి అభిషేకం, గణపతి హవనములు, శతచండీ హవనములు, మహామంగళారతి , తీర్థప్రసాద వితరణము, అన్నదాదనం బుధవారం ఉదయం స్వామివారికి మహాన్యసనపూర్వక రుద్రాభిషేకం, 221అవర్తన గణపతి అధర్వశీర్ష పునర్సర విశేష ఫలంపంచామ ృత అభిషేకం, గణపతి హెూమాలు, శతచండీ హెూమములు, హెూమ సమాప్తి, మధ్యాహ్నం 2-21 గంటలకు మహాపూరా?హుతి, మహానైవేద్యం, మహా మంగళ హారతి, తీర్థప్రసాదాలు, గురువారం ఉదయం స్వామివారికి అభిషేకం , ఉదయం 9గంటలకు శ్రీ సద్ది సమేత సద్ది వినాయక స్వామి వారికి సాముూహిక కళ్యాణ మహెూత్సవం , మధ్యాహ్నం 12గంటలకు మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు. ఈ సందరరేగా ఈ ఆలయానికి తెలంగాణతో పాటు కరా?టక, మహారాష్ట్రల నుంచి భారీగా భక్తులు తరలివస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ, హద్నూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

# గో సంరక్షణ అందరి బాధ్యత

## - ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**అమీన్ పూర్, మేజర్ న్యూస్**



గోవులను రక్షించడంలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాల లో నిర్వహించిన గోశాల 15వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందరరేగా శ్రీక ృష?డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవులకు పశుగ్రాసం తినిపించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గోవుల సంరక్షణ కోసం బీరంగూడ గోశాల ప్రతినిధులు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండు రంగారెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, గోశాల నిర్వాహకులు దామోదర్ రెడ్డి, సోహన్ లాల్ దాయిమ, సుకుదేవ్ జోషి, భూపాల్ రెడ్డి, విట్టల్, పరమేశ్వర్, జయక ృషా?రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 6వార్డు సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని 6 వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం వారు మున్సిపల్ కమిషనర్ తిరుపతిని కలిసి వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని పోసాని కుంట వరకు అండర్ డ్రైనేజ్ పైప్ లైన్, వీధి దీపాలు వేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గన్నారం బిక్షపతి, కుమ్మరి విషు?మూర్తి, తదితరులు పాల్గొన్నారు.




# కాలనీ ప్రజలతో ఆర్కే ఫౌండేషన్ సమావేశం

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి గ్రామం లోనీ పలు వార్డులలో నివసించే పేదలతో స్థానిక ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందరరేగా కాలనీలో నివసిస్తున్న పేదల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నివసించే అర్హులైన పేదలకు ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు నాయకులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. వితంతువులు, వ ృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ పథకాన్ని వర్తింప చేసేందుకు క ృషి చేయాలన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు సంపూర? సహకారం అందించాలని పేదలు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ అభ్యర్థించారు. ప్రజా సమస్యలను అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తామని ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ పేదలకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, కాలనీ ప్రజలు, జేఏసీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.


# నేడు గ్రామ సర్పంచ్ పదవీ ప్రమాణ స్వీకారం

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**




గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన గోవర్ధన్ రెడ్డి గ్రామ సర్పంచ్ పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సోమ వారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామ పంచాయతీ కార్యా లయంలో సర్పంచ్ పదవీ (గ్రామ ప్రథమ పౌరుడు) గోవర్ధన్ రెడ్డి అనే నేను ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకారానికి పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## దాడిని ఖండించిన జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం






**సంగారెడ్డి, మేజర్ న్యూస్.**

వికారాబాద్ జిల్లా కోటిపల్లి గ్రామ సర్పంచ్ సంగయ్య స్వామిపై ఇటీవల జరిగిన దాడిని జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆదివారం సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మడుపతి సంతోష్ కుమార్ స్వామి మాట్లాడుతూ, దాడికి పాల్పడిన వారిని 24 గంటల్లో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దాడిలో గాయపడిన సంగయ్య స్వామికి ప్రభుత్వం పూర్తిగా వైద్య ఖర్చులు భరించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర, సంగారెడ్డి జిల్లా జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు.సర్పంచ్‌పై దాడి ప్రజాస్వామ్యంపై దాడితో సమానమని పేర్కొన్న నాయకులు, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి, బసవలింగం స్వామి, శశిధర్ స్వామి, శివప్రసాద్ స్వామి, మఠం శివకుమార్ స్వామి, నగేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ కు కృతజ్ఞతలు తెలియజేసిన కొండాపురం జగన్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి, పటాన్చెరు ప్రాంత ప్రజలకు సౌకర్యార్థం శంకర్పల్లిలో ఇప్పటి వరకు ఆగని ఎక్స్ప్రెస్ రైళ్ల ను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు చొరవతో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష?వ్ చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం తరపున జీవో ఇచ్చి రాయచూర్ నుండి పర్భాని ఎక్స్ప్రెస్, హైదరాబాద్ నుండి విజయపూర్ ఎక్స్ప్రెస్ శంకర్పల్లిలో ప్రజల సౌకర్యార్థం నిలుపుతున్నందుకు సంగారెడ్డి పటాన్చెరు ప్రజల తరఫున %వీ% మాధవనేని రఘునందన్ కి కొండాపూర్ జగన్ ధన్యవాదాలు తెలిపారు.



## పత్తి మిల్లులో భారీ ఆగ్ని ప్రమాదం

**కంగ్టి, మేజర్ న్యూస్:**

ఆగ్ని ప్రమాదానికి గురై పత్తి పూర్తిగా దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఇలా ఉన్నాయి. ఆదివారం తెల్లవారు జామున ఆగ్ని ప్రమాదం సంభవించిందని, ట్రాక్టర్ సెల్ఫ్ లేకపోవడంతో ఒక ఇనుపరాడుతో (ట్రాక్టర్ బకెట్ ద్వారా) ఆన్ చేయడంతో షాట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగడంతో ఒక్క సారిగా ప్రమాదం సంభవించింది. ఈ ఆగ్ని ప్రమాదంలో సుమారు 250క్వీటాళ్ళు పత్తి పూర్తిగా దగ్ధమైందని పత్తి మిల్లు ఓనర్ తెలిపారు. రూ. కోట్లలో భారీ నష్టం జరిగింది. ఈ సంఘటన స్థలంలో డిఎస్పి. వెంకట్ రెడ్డి, సిఐ. వెంకట్ రెడ్డి, ఎస్ఐ. దుర్గా రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పికోడదాం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

### చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలి... చట్ట పరిరక్షణకు ఊరూరా ఉద్యమం

### CPM సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్



ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతుందని, ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రజలను ఐక్యం చేసి సిపిఎం పోరాడుతుందని, ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో ఊరూరా ఉద్యమాన్ని చేపడుతామని CPM సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం నూతనంగా తెచ్చిన “విబి–జి రాం జి పేరుతో కొత్త చట్టాన్ని భూస్వాములకు అనుకూలంగా తెచ్చింది అన్నారు.ఉపాధి హామీ పథకం సవరణలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలను రద్దు చేయాలన్నారు. చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. యుపిఎ ప్రభుత్వంపై వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌలిక స్వభావాన్ని కేంద్ర ప్రభుత్వం మారుస్తోందన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (విబి–జి రాం జి) పేరుతో ఉపాధి హామీ పథకానికి ”రాంరాం” పలకనుందన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా పని హక్కుగా ఉన్న పాతచట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని తెలిపారు. సాధారణ పథకంగా దీనిని మారిస్తే, ఈ పథకం కొనసాగవచ్చు లేదా రద్దు చేయవచ్చు అన్నారు. ఇప్పటివరకు వ్యవసాయ కార్మికుల డిమాండ్ ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చేసి అవసరాన్ని (సప్లయిని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. కొత్త పథకంలో పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకేనన్నారు. యంజిఎస్ఆర్ ఈజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమేనన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని చెప్పారు. అంతేకాకుండా మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని వివరించారు. ఈ పథకం అమలుకు ఇప్పటివరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల రూపాయల భారాలు మోపుతుందన్నారు.



## నూతన సర్పంచ్ లకు ఘన సన్మానం

**జహీరాబాద్ మేజర్ న్యూస్**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని వివిధ మండల గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను సన్మానించిన అనంతరం ఆయన వారితో మాట్లాడారు. గ్రామంలో ఉంటూ, ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేయాలని సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మల్లన్న పాటిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎక్బాల్, సుధీర్ కుమార్, మామిడ్గి నర్సింలు, ఉప సర్పంచ్ ఖలీల్, వార్డు మెంబర్లు యాదయ్య, బిచ్చయ్య, నాయకులు, మహ్మద్, యూనిస్, ఎం. విజయ్, బి. విజయ్, సాయిలు, చంద్రయ్య, గోవర్ధన్, మధు, రవి, సాయిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల టాలెంట్ టెస్ట్- 2025 కు అనూహ్య స్పందన తో భారీగా హాజరైన విద్యార్థులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు 1048 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ టాలెంట్ టెస్ట్ కు సదాశివపేట్, మోమినిపేట్ , మునిపల్లి, కొండాపూర్ మరియు మర్పల్లి మండలలోని సుమారుగా 52 స్కూళ్లకు చెందిన విద్యార్థులు హాజరై ఈ పరీక్షను వ్రాయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో సహకరించిన కళాశాల సిబ్బందికి , ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ , గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టర్లకు మరియు వారి సిబ్బందికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోలా వెంకటేశం డైరెక్టర్లు ముద్ద నాగనాథ్ .రఘు వర్ధన్ రెడ్డి అమరేందర్ రెడ్డి ,కళాశాల ఉపాధ్యాయులు సునీత ,స్వాతి, నరేష్, జీవిత ,గంగయ్య, వరలక్ష్మి, లావణ్య ,ప్రియాంక,సంగమేశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, నర్సింలు, నవాబ్, సమీర్, రాజు మరియు మమత పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ను సన్మానించి హెూటల్ యూనియన్

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నంగునూరు ఉప సర్పంచ్ గా ఎన్నికైన కోల శ్రీధర్ గౌడ్ ను ఆదివారం హెూటల్ యూనియన్ కార్యవర్గం ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, హెూటల్ యూనియన్ సభ్యుల సంక్షేమానికి పాటుపడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో హెూటల్ యూనియన్ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, కార్యవర్గం పాల్గొన్నారు.

# ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లో... బీఆర్ఎస్‌లో భారీగా యువత చేరిక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంత్ విహార్ కాల నీలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ ఏకే మురు గేష్ ఆధ్వర్యంలో యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హజరై, పార్టీలో చేరిన యువతకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి  ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతే సమాజ మార్పుకు మూలాధారమని, తెలం గాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు యువత చురుకై న పాత్ర పోషించాలని పిలుపునిచ్చా రు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రభావంతో యువత పార్టీ వైపు ఆకర్షితులవు తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో హిమబిందు, నరేష్, ప్రణవ్, వినీత్, శ్రీకాంత్ కార్తీక్, కృష్ణ ,సంతోష్, బాలమణి, సంతోష, ముంతాజ్ ఉన్నారు.

తాళ్ళబస్తీ స్మశాన వాటికలో  వాటర్ ట్యాంక్ ప్రారంభం
అనంతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,
ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్ళ బస్తీ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన బోర్ వెల్ నీటి సదుపాయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పించ డం అత్యంత అవసరమని, ముఖ్యంగా నీటి సదుపాయం ఉండటం వల్ల ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రతి కాలనీ లో మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు బద్దం పరుశు రాంరెడ్డి ఏకే మురుగేష్ ,కృష్ణ సంజీవరావు, వంశీ,ఇబ్రహీం,స్థానికులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## క్రిస్మస్ శాంతి, ప్రేమకు ప్రతీక: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్‌లోని ఆరంభ టౌన్షిప్, పాపిరెడ్డి కాలనీల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి  కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రభువు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా  కార్పొరేటర్ క్రైస్తవ సోదరిమణులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్  మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణకు ప్రతీక అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శమని, సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ గౌడ్, పాస్టర్ డేనియల్ రాజ్, పాస్టర్ దేవానందం, ఆశ్రఫ్, ఆరంభ టౌన్షిప్ మాజీ ప్రెసిడెంట్ రవీంద్ర రాథోడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, బస్వయ్య, షఫీ, అనిల్, సత్యనారాయణ, సుమన్, కిషోర్, బాలరాజ్, కిషోర్, గురుప్రసాద్, అశోక్, కుమారి, కళ్యాణి, దీప, సబియా, అరుణ్, ప్రసాద్, తిమోతి, రాజశేఖర్, అనిల్, శివాజీ, అంజయ్య స్థానికవాసులు పాల్గొన్నారు.

## పేదలకు పట్టెడు అన్నం పెట్టే ఉపాది హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది : నర్సారెడ్డి భూపతి రెడ్డి




దుండిగల్ మేజర్ న్యూస్ :పేదలకు పట్టెడు అన్నం పెట్టే ఉపాది హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, ఉపాధి హామీ పథకంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరుని తొలగించడం యావత్ భారతజాతినే అవమానపరచడమేనని నర్సారెడ్డి భూపతి రెడ్డి మండిపడ్డారు. ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఎంఆర్ఓ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడం నరేంద్ర మోడీ, అమిత్ షా రాజకీయ కుటిల మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ఈ పథకం ఫిబ్రవరి 2, 2006 అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్ గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఉపాధి హామీ కోసం ఏర్పాటు చేశారని, దీని ముఖ్య ఉద్దేశం గ్రామీణ పేద కుటుంబాల జీవనోపాధి భద్రతను పెంచడం, సంవత్సరంలో 100 రోజుల ఉపాధి కల్పించడం దీనికి జాతిపిత మహాత్ముని పేరు పెట్టడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు తొలగించి పేదల ఉపాధిని తూట్లు పొడిచేందుకు సన్నద్ధం అవుతుందని ఇది వారి కుటిల రాజకీయ నిదర్శనమని. అన్నారు. భారతదేశంలో మహాత్మా గాంధీ పేరుని వారి చరిత్రని తొలగించాలని చేస్తున్న బిజెపి ప్రయత్నం ఎప్పటికీ సఫలీకృతం కాదని, భారతదేశం ఉన్నంతకాలం మహాత్ముని పేరు, ఆశయాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి దేశ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేష్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలచెలిమి జాతీయ కథల విజేతలకు బహుమతుల ప్రదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :బాలచెలిమి జాతీయ బాలల కథల పురస్కారాల%-%2025 కార్యక్రమం ఆదివారం హిమాయత్‌నగర్, స్ట్రీట్ నం.13 లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో ఘనంగా  నిర్వహించబడింది.
దేశవ్యాప్తంగా బాలసాహిత్యానికి సేవలందిస్తున్న యువ కథాకారులు, రచయితలను ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ జాతీయ స్థాయి కథల పోటీలు మూడు విభాగాల్లో  పెద్దలు రాసిన బాలల కథలు , యువత రాసిన బాలల కథలు , పాఠశాల విద్యార్థులు రాసిన కథలు గా నిర్వహించబడాయి.  నిపుణులైన జ్యూరీ సభ్యుల బృందం పోటీలో వచ్చిన కథలను సమగ్రంగా పరిశీలించి, మూడు విభాగాల్లోని ఉత్తమ కథల నుంచి మొత్తం 36 మంది విజేతలను ఎంపిక చేసింది. బహుమతుల కార్యక్రమ ప్రారంభోత్సవానికి గరిపల్లి అశోక్  ఆహ్వానించగా, మణికొండ  వేదకుమార్ సభకు అధ్యక్షత వహించారు .ముఖ్య అతిధిగా చైర్మన్, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ రియాజ్ , అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ డా. రావి శారద, చిత్రకారులు కూరెళ్ళ శ్రీనివాస్, ధనుంజయ, మాడభూషి లలితా దేవి గారలు పాల్గొన్నారు సభాధ్యక్షులు మణికొండ వేదకుమార్ గారు మాట్లాడుతూ నవంబర్ 20న 2019 మొదటి గ్రంథాలయం పోచంపల్లిలో ఏర్పాటు చేశామన్నారు. కరోనా  సమయంలో మాస్క్ తో బాలచెలిమి గ్రంథాలయాలు పనిచేశాయన్నారు. గరిపల్లి అశోక్  కన్వీనర్ గా గ్రంథాలయాలు స్థాపన విస్తృతం చేయడం జరిగింది.

బాలచెలిమి కార్యక్రమాలు విరివిగా సాగుతాయన్నారు. డా. రియాజ్ గారు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు బాలచెలిమి  సంకలనాలు ఎంతగానే తోడ్పడతాయన్నారు. శ్రీమతి రావి శారద మాట్లాడుతూ పుస్తకాలను ప్రేమించి, చదివింది, రాయించడం గొప్ప విషయమన్నారు. పుస్తకాలు చదవడం అలవాటైతేనే పిల్లలు ఎదుగు తారన్నారు.
డా॥ఎం రఘుగారు మాట్లాడుతూ మణికొండ వేదకుమార్ గారు బాలచెలిమిద్వారా బాలసాహిత్య విప్లవాన్ని  తీసుకొచ్చారన్నారు. అతిథులు గజిటెడ్ హెచ్ఎం కొమ్మ వరవు కృష్ణమ, తడకపాల్ గ్రంథాలయ నిర్వాహకులు ప్రవీణ్ శర్మ, పైడిమర్రి గిరిజ , కూరెళ్ళ శ్రీనివాస్,మాడభూషి లలితా దేవి, రావి శారద ,  అమ్మిన శ్రీనివాస రాజు  తదితరులు  బాలసాహితీ ప్రపంచంగా బాలచెలిమిని వేదకుమార్  తీసుకవెళ్తున్నారన్నారు. డా? రియజ్ గారి చేతుల మీదుగా నూతన గ్రంథాలయాల పుస్తకాల సెట్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో  అమరవాది నీరజ,పుప్పాల కృష్ణ మూర్తి,భీంపల్లి శ్రీకాంత్ ,అమ్మిన శ్రీనివాస రాజు, గిరిజ,వడ్డేపల్లి వెంకటేష్ ,హస్మతుల్లా, బైతి దుర్గయ్య , రాజమౌళి మరియు  బహుమతుల విజేతలు, ఆర్టిస్ట్స్, న్యాయ నిర్ణయనేతలు,గ్రంథాలయ నిర్వాహకులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 2014-2022 కార్యవర్గం హయాంలో బ్యాంకు ఖాతాల నిర్వహణ,నిధుల మళ్లింపుపై హైదరాబాద్ బుక్‌ఫెయిర్ నూతన కమిటీ ఆగ్రహం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రతిష్టాత్మక హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆర్థిక వ్యవహారాల్లో అక్రమాలు జరిగాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో యాకూబ్‌తో పాటు ప్రధానకార్యదర్శి ఆర్.వాసు, ఉపాధ్యక్షుడు బాలురెడ్డి పాల్గొన్నారు. 2014-2022వరకు కొనసాగిన గత కార్యవర్గం హయాంలో బ్యాంకు ఖాతాల నిర్వహణ,నిధుల మళ్లింపుపై బుక్‌ఫెయిర్‌నూతన కార్యవర్గం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. మాజీ బాధ్యులను బ్లాక్‌లిస్టులో పెట్టమన్నారు. జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన ఆర్థికసహాయం బ్యాంకు రికార్డుల్లో కన్పించలేదన్నారు. ప్రస్తుత కమిటీపై సామాజిక మాధ్యమాల్లో ఆరోపణ ఎదుర్కొంటున్న పాత కమిటీప్రతినిధులు చేస్తున్న ఆరోపణాలను తాము ఖండిస్తున్నామన్నారు.

# అనాధ పిల్లలకు అల్పాహారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం అనాద పిల్లలకు అల్పాహారం అంద జేశారు. కృష్ణ గోపాల్ సేవా సమితి సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం అనాథ పిల్లలకు అందజేశామని సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్థోమత ఉన్న ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్‌కుమార్‌అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్‌లు తెలిపారు.

# రెండు నవలలు...ఓ పరిచయం..బుక్‌ఫెయిర్!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సాహిత్యంలోకి యువత వచ్చేసింది. రైటర్స్,పబ్లిషర్స్ ..ఇలా అన్నింటా యువత దూసుకుపోతుంది. బీటెక్ ,ఐటీ ప్రొఫిషినల్స్ కలం పడ్తున్నారు. నెట్ ఇంటింత పాపులర్ అయి పుస్తకాలు తీస్తు కొత్త సాహిత్యచరిత్రకు పునాదులు వేస్తున్నారు!ఓ ఇద్దరు యువకులు రాసిన నవలలు బుక్‌ఫెయిర్‌లో సందడి చేస్తున్నాయి...వివరాలు ఇలా..!!

1.'ఏ లైఫ్..ఏ లవ్..ఏ జర్నీ! '– నవతేజ్ కుమార్

"ఏ లైఫ్ , ఏ లవ్, ఏ జర్నీ"....నవలను నవతేజ్‌కుమార్ రాసారు.

నవ తేజ్ కుమార్ బీటెక్ కంప్యూటర్ సైన్స్ చదివాడు.ఇంగ్లీషు లోనవల రాసాడు. ఐటీ ఇండస్ట్రీలో ఉన్న మహిళలు కోటి ఆశలతో ఉంటారనేది నిజం. ఊహల ప్రపంచం నుండి పెళ్ళి అనే బ్రతుకు చట్రంలోకి రాగానే ఎలా వారి జీవితాలు పరిమితం అవుతాయో ఈ నవలలో చిత్రించాడు రచయిత. సమాజం కట్టుబాట్లు ,సంప్రదాయాల చట్రంలోకి కలలు ఒదిగిపోవడం కన్పిస్తుందన్నారు. ఐటీ ఉద్యోగం చేస్తున్నపుపడు రెక్కలు తొడిగిన స్వేచ్ఛ హద్దులుదాటి ఆనందాల వెల్లువలో తడిసి పోతుందని అన్నారు.ఈ స్వేచ్ఛకు పరిమితులు ఉంటాయని ఐటీలో పనిచేస్తున్న అమ్మాయిలే కాదు అబ్బాయిలుకూడా బాధ్యతాయుతంగా విలువలతో జీవించాల్సిన అవసరం ఉందన్నారు.

2.'తనే నా ప్రేమకు చిరునామా! '–లౌషిక్ తేజా

'తనే నా ప్రేమకు చిరునామా'నవలను లౌషిక్ తేజా బీటెక్ ఫైనల్ ఇయర్ స్టుడెంట్ రాసాడు. ఫ్యామిలీ సెంటిమెంట్ ఈ నవలలో ఎక్కువగా ఉంటుందని తెలిపాడు. గుండ్లవల్లేరులో బీటెక్ చదువుతున్నారు తేజా.

కాలేజీ ఈవెంట్స్‌లో చురుకుగా పాల్గొనడం ఈవెంట్స్ నిర్వహించడం, స్పీచ్ స్క్రిప్ట్ రాయడం జరిగిందన్నారు. విభిన్న మనస్తత్వాలు ఉన్న స్నేహితుల మధ్య కాలేజీలో ఎలా సర్దుకుపోవాలో, ఎదగాలో నేర్చుకున్నానని ఆ అనుభవాలను తాను అక్షరీకరించడం జరిగిందన్నారు. బాధ్యతతో కూడిన ప్రేమ ఎలా ఉంటుందో నవలలో యువ ప్రేమికులచే చూపించడం జరిగిందన్నారు.జీవితంలో ప్రేమ ఒక భాగమే కానీ జీవితమే ప్రేమ కాదని, ప్రేమతో జీవితం అంతం కాదనే సత్యాన్ని యువత గ్రహించాలని కోరారు.తాను ఓ ఫీచర్ ఫిల్మ్‌కోసం రాసుకున్న స్క్రిప్స్‌ను బీటెక్‌లో తన సీనియర్ యశస్వి శ్రీసాయి



–చదివి, ఆమె తన సొంత పబ్లిషింగ్ హౌజ్ బ్లూ ఇంక్ హౌజ్ చెన్నై –ద్వారా ఈ నవలను ప్రచురించిందన్నారు. ఈ పుస్తకాలను అమ్మడం ద్వారా వచ్చే డబ్బును తన సీనియర్ కు అందివ్వడం తన బాధ్యతగా భావిస్తున్నానని అందుకే బుక్‌ఫెయిర్‌లో రూ.5వేలు చెల్లించి రైటర్స్ క్యాటగిరిలో తన పుస్తకాలను ప్రదర్శనకు ఉంచానని తెలిపారు.లవ్ ఐనా గాడ్ అయినా మనకు నమ్మకం ఇవ్వాలని ఆయన అన్నారు. సినిమా ఫీల్డ్‌కు వె ళ్లాలనే కోరిక ఉందని, మరిన్ని పుస్తకాలు తన కలం నుండి వచ్చే ప్లాన్ చేస్తున్నట్లు యువ రచయిత తెలిపారు. బీటెక్ చదివేందుకు ఎన్నో త్యాగాలు చేయాల్సి వచ్చిందన్నారు. ఎవరో చెబితే మనం మారం అని, మన మనసు చెబితేనే మనం మారతామని ఆయన తెలిపారు.బాల్యం,స్కూల్ జీవితంలో కుటుంబపరిధిలో ఉన్న వాళ్ళు ఫ్యామిలీ పై ఆసక్తి చూపుతూ చిన్న పరిధిలో ఉంటారని, ఉన్నత చదవులకోసం బైటికి వచ్చినప్పుడు జీవితమంటే తెలుస్తుందన్నారు.సాహిత్యం అలిసిన హృదయాన్ని సేదతీరుస్తూ జీవితంపై ధైర్యాన్ని,నమ్మకాన్ని ఇస్తుందన్నారు.జీవితాన్ని బాధ్యతగా తీసుకోవాలని, నిజమైన ప్రేమలో విలువలు ఉంటాయని తేజా పేర్కొన్నాడు.

బీటెక్ చదువుకునే సమయంలో జీవితం అంటే అర్ధమయిందని రచయిత పేర్కొన్నారు. పాజిటివ్ దృక్పథంతోనే పడినా లేవాల్సిన అవసరాన్ని జీవితం పట్ల బాధ్యతను తాను తెలుసుకున్నానని రచయిత పేర్కొన్నారు.

# బాలానగర్ శోభన సెంటర్‌లో ఫుటోవర్ బ్రిడ్జ నిర్మించాలి

### భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డి వై ఎఫ్ ఐ) డిమాండ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శోభన సెంటర్ ప్రాంతంలో పాదచారులకు రోడ్డు దాటేందుకు వీలుగా పుట్ వర్ బ్రిడ్జ్ ని నిర్మించాలని ఆదివారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ( డి వై ఎఫ్ ఐ) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మన్నే ప్రశాంత్, శ్రీనివాస్ నాయకులు చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభన సెంటర్ ప్రాంతం ఈరోజు ప్రజలకు ఒక ప్రమాదకర కేంద్రంగా మారిందని, ప్రతి రోజు వందల మంది పాదాచారులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ప్రాణాలను చేతిలో పెట్టుకుని రహదారి దాటాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. బాలానగర్, ఫతేనగర్ రెండు డివిజన్ల మధ్య నుంచి వెళ్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని దాటేందుకు బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించిన తర్వాత ఫ్లైఓవర్ కిందికి దిగే చోట శోభన బస్టాప్ ముందు మితిమీరిన వేగంతో దిగుతున్న వాహనాలు ఢీకొని రోడ్డు దాటుతున్న వారు మృత్యువాత పడుతుండటంతో ఫ్లైఓవర్ బ్రిడ్జి డివైడర్ పై గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు దాటే వారికి మరింత ఇబ్బంది ఏర్పాడింది. దీంతో గ్రిల్స్ ఎక్కి రోడ్డు దాటేందుకు మహిళలు, వృద్ధులు బాటసారులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు దాటాలంటే జంకుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో స్థానికులు ప్రమాదాల బారిన పడ్డి కొందరు గాయాల పాలవగా ఒక మరికొందరు మృత్యువాత పడ్డారు. శోభన సెంటర్ లో రోడ్డు




దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీ అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఎన్నో పర్యాయాలు జీహెచ్ఎంసీ అధికారికలుకు, ప్రజా ప్రతినిధులకు సమస్యను విన్నమించినా ఫలితంలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానికులను, వామపక్షాలను ఏకం చేసి జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ధర్మ సమాజ్ పార్టీ కాంటెస్టడ్ ఎమ్మెల్యే నర్సింగ్, బాలానగర్ మండల బాధ్యుడు రవీందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శోభన సెంటర్లో ఫుటోవర్ బ్రిడ్జ నిర్మాణానికి అనుమతి లభించినప్పటికీ నిర్మాణం చేపట్టక పోవటం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ప్రమాదాలు జరగకముందే ఫుటోవర్ బ్రిడ్జ నిర్మించాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగన్, పి శంకర్, సువర్ణ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ ఆవిష్కరణలకు వేదికగా 'థింక్ ఏఐ-2025' అంతర్జాతీయ సదస్సు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్‌లో డిసెంబర్ 19 నుంచి 20 వరకు నిర్వహించిన మూడవ అంతర్జాతీయ ఏఐ సదస్సు 'థింక్ ఏఐ 2025' విజయవంతంగా ముగిసింది. "ఏఐ ఆధారిత సాంకేతికతల్లో తాజా ధోరణులు" అనే అంశంపై జరిగిన ఈ రెండు రోజుల సదస్సు, కృత్రిమ మేధస్సు భవిష్యత్ దిశపై లోతైన పరిశోధనా చర్చలకు వేదికగా నిలిచింది. అంతర్జాతీయ సహకారం, అకాడమిక్ పరిశ్రమ అనుసంధానం లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించబడింది. భారతదేశంతో పాటు వివిధ దేశాల నుంచి ప్రముఖ అకాడమిషియన్లు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ప్రాథమిక పరిశోధనలతో పాటు అనువర్తిత ఏఐ పరిష్కారాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. బాధ్యతాయుతమైన, నైతిక విలువలతో కూడిన ఏఐ అభివృద్ధిలో విద్యాసంస్థల కీలక పాత్రను ఈ సదస్సు స్పష్టంగా చాటింది.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బి. యెజ్ఞనారాయణ (ఐఐటీ హైదరాబాద్), డా. అమిత్ వర్మ (కోయిన్ ఎర్త్ టెక్నాలజీస్), డా. సుబ్రజిత్ సతపథి (డెలాయిట్), డా. ఎస్.కె. అల్తాఫ్ (టీయూ బెర్లిన్), డా. కృష్ణయ్య మోకురాల (టాంపెరే యూనివర్సిటీ, ఫిన్లాండ్) తదితరులు కీలక ప్రసంగాలు చేశారు. ఏఐ నిర్మాణాలు, వాస్తవ ప్రపంచ వినియోగాలు, భవిష్యత్ పరిశోధనా సవాళ్లపై వారు విలువైన అవగాహనను అందించారు.ఈ సందర్భంగా కేఎల్‌హెచ్ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు ఇక భవిష్యత్ ఆలోచన మాత్రమే కాకుండా ప్రస్తుత జీవితాన్ని ప్రభావితం చేసే శక్తిగా మారిందని తెలిపారు. థింక్ ఏఐ వంటి వేదికల ద్వారా పరిశోధన ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, పరిశ్రమకు అనుకూలమైన, నైతిక విలువలతో కూడిన ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయగల విద్యార్థులను తయారుచేయడమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సదస్సులో మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, కంప్యూటర్ విజన్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, హెల్త్‌కేర్, స్మార్ట్ సిటీలు, నైతిక ఏఐ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సమర్పించిన 108 పరిశోధనా పత్రాలలో 28 పత్రాలు స్ప్రింగర్ సీసీఐఎస్ బుక్ సిరీస్‌లో ప్రచురణకు ఎంపికయ్యాయి. ప్రిన్సిపల్ డా. ఎ. రామకృష్ణ పర్యవేక్షణలో, కన్వీనర్ డా. సందీప్ రెడ్డి చిత్రెడ్డి నేతృత్వంలో ఈ సదస్సు సమర్థవంతంగా నిర్వహించబడింది. 'థింక్ ఏఐ 2025' ద్వారా కేఎల్‌హెచ్ అజీజ్‌నగర్ క్యాంపస్, ఆధునిక ఏఐ పరిశోధనకు కేంద్రంగా తన గుర్తింపును మరింత బలోపేతం చేసుకుంది.

# జై గణేశ్ యూత్ క్యాలెండర్ ఆవిష్కరణ



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ అయ్యప్పపప గ్రౌండ్ జయ గణేశ్ యూత్ కల్చరల్ వింగ్ వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ఆదివారం ఆవిష్కరించారు. క్యాక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, జై గణేశ్ యూత్ కమిటీ సభ్యులు సోమ, రాహుల్, వినయ్, చిన్న, అజయ్, అశోక్, శరత్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద సిరిమల్లె శారీస్ షోరూమ్‌ను ప్రారంభించిన హీరోయిన్ సమంత




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: టాలీవుడ్ స్టార్, పాన్ ఇండియా నటి సమంత రుత్ ప్రభు ఆదివారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద సిరిమల్లె శారీస్ కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఫ్యాషన్ ప్రియులు, సినీ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు సమంత అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సమంత రూత్ ప్రభు చీరలు ప్రతి అమ్మాయికి మంచి స్నేహితురాలు వంటివి శారీ కలెక్షన్లను చాలా బాగున్నాయి ఇక్కడ అని తెలిపారు భారతీయ హస్తకళలు మరియు చేనేత శారీల ప్రాధాన్యతను ఆమె వివరించారు భారతదేశపు సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. సిరిమల్లె శారీస్ వ్యవస్థాపకురాలు సౌజన్య మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ షోరూమ్ ప్రారంభం తమ బ్రాండ్ విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. నాణ్యత, నమ్మకం, వినియోగదారుల సంతృప్తి పట్ల తమ నిబద్ధత కొనసాగుతుందని, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు మరియు సంప్రదాయ నెయ్యుల్ని ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇక్కడ అందుబాటులో ఉండే ప్రతి కలెక్షన్స్ కస్టమర్ అభిరుచి మేరకు మేము తయారు చేయిస్తాము అన్నారు. కొత్తగా ప్రారంభించిన సిరిమల్లె శారీస్ షోరూమ్‌లో కాంచీపురం సిల్క్స్, బనారసీ శారీలు, డిజైనర్ బ్రైడల్ వేర్, పండుగల కలెక్షన్లు, హ్యాండ్లూమ్ శారీలు మరియు ఆధునిక ఎథ్నిక్ డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. అన్ని వయస్సుల మహిళలకు, ప్రతి సందర్భానికి సరిపోయేలా ఈ కలెక్షన్లు రూపొందించబడ్డాయి. వినియోగదారులకు లగ్జరీ మరియు సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవం కల్పించేలా షోరూమ్ ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు.

### వరుసగా రెండోసారి ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీకి 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' గుర్తింపు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌కు 2025, 26 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' సర్టిఫికేషన్ వరుసగా రెండోసారి లభించింది. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల అభిప్రాయాల ఆధారంగా నిర్వహించిన సర్వే ఫలితాల మేరకు ఈ గుర్తింపు దక్కింది. ఈ ఏడాది నిర్వహించిన సర్వేలో 86 శాతం మంది ఉద్యోగులు ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ పని చేయడానికి ఉత్తమ సంస్థగా అభిప్రాయపడ్డారు. గ్రేట్ ప్లేస్ టు వర్క్ అనేది ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన సంస్థగా గుర్తింపు పొందింది. కార్యాలయ సంస్కృతి, ఉద్యోగుల అనుభవం, నాయకత్వ సామర్థ్యాలు, ఉద్యోగి నిలుపుదల, ఆవిష్కరణల వృద్ధి వంటి కీలక అంశాలపై సమగ్రంగా పరిశోధనలు నిర్వహించి సంస్థలను అంచనా వేస్తుంది. ఉద్యోగుల విశ్వాసం, పారదర్శకత, సమాన అవకాశాలు వంటి ప్రమాణాల ఆధారంగా సర్టిఫికేషన్ అందించడం ఈ సంస్థ ప్రత్యేకత. ఈ సందర్భంగా ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జనమేజయ మహాపాత్ర మాట్లాడుతూ, "మా ఉద్యోగులే మా గొప్ప ఆస్తి అని మేము గట్టిగా నమ్ముతున్నాము. వరుసగా రెండో ఏడాది గ్రేట్ ప్లేస్ టు వర్క్–సర్టిఫైడ్™ సంస్థగా గుర్తింపు పొందడం మా కోసం గర్వకారణం. పని జీవిత సమతుల్యత, వృద్ధి అవకాశాలు, ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే సంస్కృతిని పెంపొందించడమే మా లక్ష్యం. మా బృందం వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదగడానికి అనుకూల వాతావరణాన్ని అందిస్తాము" అని తెలిపారు గ్రేట్ ప్లేస్ టు వర్క్ పరిశోధనల ప్రకారం, సర్టిఫైడ్ సంస్థల్లో ఉద్యోగార్థులకు ఉత్తమ నాయకత్వం లభించే అవకాశం 4.5 రెట్లు ఎక్కువగా ఉంటుంది. అలాగే, ఇలాంటి సంస్థల్లో చేరేందుకు 93 శాతం మంది ఉద్యోగులు ఆసక్తి చూపుతారు. న్యాయమైన జీతభత్యాలు, సంస్థ లాభాల్లో సమాన భాగస్వామ్యం, పదోన్నతుల్లో పారదర్శకత వంటి ప్రయోజనాలు ఈ సర్టిఫైడ్ కార్యాలయాల్లో ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తున్నాయని నివేదిక పేర్కొంది.













# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని క్రీస్తు సహవాసము చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందరరేగా సంఘ కాపరి బిషప్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఇతర పాస్టర్ల మరియు సంఘ పెద్దలతో క్రిస్మస్ ఆటపాటలతో జరుపుకున్నారు. సంఘంలోని పేద పిల్లలకు భర్తలను కోల్పోయిన స్త్రీలకు బట్టలను బహుమతులుగా అందించి రేషన్ బియ్యాన్ని అందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నందిగామ గ్రామ సర్పంచ్ ఆకులషేరి సప్న రమేష్,ఉప సర్పంచ్ ఎడ్ల అంజిరెడ్డి, వార్డు మెంబర్ లద్ధ స్వామి,లను శాలువా పూలమాలలు వేసి సన్మానించారు, ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ నాకు కులమత బేధము లేదు అందరూ సమానమే అన్ని మతాల వారిని గౌరవిస్తాను నన్ను సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు గ్రామాభివ ృద్ధి కోసం సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల గంగాధర్, వెంకట్, సుధాకర్, బాబు,రమేష్, ప్రశాంత్, ప్రభాకర్, మాజీ సర్పంచ్ ప్రీతి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఆరంభమైన..పుష్కర బ్రహ్మోత్సవాలు

## అయ్యప్ప స్మరణలతో మార్మోగిన ఆలయం. కుంకుమార్చన,హోమాల్లో భక్తులు



**రామయంపేట మేజర్ న్యూస్:** పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో పుష్కర బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా ఆరంభమయ్యాయి. గుడి నిర్మించి పన్నెండేళ్ళ సందరరేగా యజ్ఞ,హోమాలు,కుంకు మార్చనాలతో ఆదివారం అట్టహాసంగా సాగాయి. మరో ప్రక్క అయ్యప్ప కీర్తనలతో ఆలయం మారుమ్రోగింది. మరో రెండు రోజులపాటు వేలాదిగా తరలొచ్చే భక్తుల నడుమ ఉత్సవ వేడుకలు,స్వామి వారి ఊరేగింపు ఆకర్షణగా నిలవనున్నాయి.కేరళ వాయిద్యాల నడుమ పట్టణంలో భక్తుల ఊరేగింపు జరగనుంది. స్థానిక సర్వయ్య కుంటలో చివరి రోజైన మంగళవారం' ఆరట్టు 'భక్తులకు ఆకర్షణను పంచిపెట్టనుంది. గురుస్వామి పల్లె జితేందర్ గౌడ్ నేత ృత్వంలో ఆలయ కమిటీ ఇంతటి చక్కటి ఏర్పాట్లు చేపట్టనుంది. ఏదేమైనా ఇదివరకు ఎన్నడు చూడని రీతిన రామాయంపేటలో ఆధ్యాత్మికత సంతరించనుంది. ఒక రామాయంపేట పట్టణమే కాదు చుట్టుపక్కల 20 గ్రామాల నుంచి భక్తులు చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# నూతన పాలవర్గ సభ్యులకు సన్మానం..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఆదివారం నూతన గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్,నందిగామ సర్పంచ్ షేర్ సప్న రమేష్,లను మున్నూరు కాపు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. స్థానిక ఎన్నికలలో సర్పంచ్ లు గా గెలుపొందిన వీరికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామాల అభివ ృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జిల్లా సెక్రెటరీ దేశెట్టి లింగం, అధ్యక్షులు దేశెట్టి రాజు, కార్యదర్శి దేవయ్య, శ్రీనివాస్,మల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గాన్ని సన్మానించిన చత్రపతి యువసేన:

**కొల్చారం సూర్యా మేజర్ న్యూస్....**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కొల్చారం గ్రామానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ గా దేవనగారి శేఖర్ తోపాటు నలుగురు వార్డ్ మెంబర్లు గెలవగా బి ఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది వార్డు మెంబర్లుగా గెలవడంతో ఆదివారం కొల్చారం గ్రామ పంచాయతీ లో కొల్చారం గ్రామ చత్రపతి యువసేన ఆధ్వర్యంలో సర్పంచ్ దేవన్న గారి శేఖర్ తో పాటు ఉప సర్పంచ్ కోరంపల్లి గోపి రాణి. వార్డు మెంబర్లు క ృష? అంజనిపుత్ర .వనమాల శ్రీధర్ రాణి. చింతల క ృష? లక్ష్మి షేకులు. గడ్డం యాదగిరి .ఎర్రోళ్ల శ్రీను. నేరెళ్ల సత్యనారాయణ .యాదగిరి. చింతల బాలమణి. బ్యాగరి ప్రవీణ్ . భాగేష్ .లను కొల్చారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శాలువా కప్పి స్వీట్ తినిపించి సత్కరించారు ఈ కార్యక్రమంలో చత్రపతి యువసేన అధ్యక్షుడు సాయికిరణ్ రెడ్డి. ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్.ఛాత్రపతి యువసేన సభ్యులు.సాకేత్, ప్రసాద్, అఖిల్, సాయి కిరణ్. రాకేష్.నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు . కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరిధులు పాల్గొన్నారు.

